# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.......09.2018.**

## డిక్కీ దొంగతనాలకు పాల్పడే నలుగురు ముఠా సభ్యులు అరెస్ట్

***వారి వద్ద నుండి 5 నేరాల్లో రూ.2.27 లక్షల నగదు, రెండు మోటారు సైకిళ్ళు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాల నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు వివిధ నేరాలపై, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులపై దృష్టి సారించి నగరంలో పలు ప్రదేశాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం ద్వారా నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో ది.......09.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి పెనమలూరు సెంటర్ నందు రెండు మోటారు బైక్‌లపై అనుమానంగా తచ్చాడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో పట్టుబడిన నలుగురు వ్యక్తులు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఐదు ప్రదేశాల్లో స్కూటర్ డిక్కీ దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడికావడంతో నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.2.27 లక్షల నగదు మరియు రెండు మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

గుంటూరు జిల్లా, బాపట్ల మండలం స్టువర్ట్‌పురానికి చెందిన నలుగురు నిందితులు మరియు విజయవాడకు చెందిన మరో నిందితుడు ఒక ముఠాగా ఏర్పడి విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మరియు కృష్ణా జిల్లాలో పలు స్కూటర్ డిక్కీ దొంగతనాలకు పాల్పడటం జరిగింది. పట్టుబడిన వారిలో ముగ్గురు వ్యక్తులు పాత నేరస్థులు కాగా గతంలో పలు దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్ళడం జరిగింది. జైలు నుండి బయటకు వచ్చిన అనంతరం పాత నేరప్రవృత్తిని వదలకుండా మరో ఇద్దరిని కలుపుకొని స్కూటర్ డిక్కీ దొంగతనాలు మొదలు పెట్టారు. ఈ క్రమంలో కృష్ణజిల్లాలో మరియు విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉయ్యూరు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.23.06.2018న మరియు ది.25.07.2018న -2 నేరాలు, ది.23.12.2017న ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, ది.10.04.2018న గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, ది.03.12.2017న మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం ఐదు స్కూటర్ డిక్కీ దొంగతనాలకు పాల్పడటం జరిగింది.

పథకం ప్రకారం ముఠా సభ్యులు బ్యాంక్‌లు, వాణిజ్య సముదాయల వద్ద కాపుకాస్తారు. అక్కడ స్కూటర్ డిక్కీలో నగదు పెట్టుకుని ప్రయాణించే వారిని గమనించి మోటారు సైకిల్‌పై వారిని వెంబడిస్తారు. బాధితులు ఏదైనా ప్రాంతంలో స్కూటర్‌ను పార్కింగ్ చేసి వెళ్ళే సమయాన్ని ఆసరాగా తీసుకుని, క్షణాల్లో స్కూటర్ డిక్కీని బలవంతంగా తెరచి అందులో ఉన్న నగదును దొంగిలించి అక్కడి నుండి జారుకుంటారు.

ఈ మధ్య కాలంలో విజయవాడ నగరంలో జరుగుతున్న ఈ తంహా స్కూటర్ డిక్కీ నేరాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ఈ ముఠా గురించి అందిన పక్కా సమాచారం మేరకు ది.....09.2018న నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.2.27 లక్షల నగదు మరియు రెండు మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ ముఠాలో ఉన్న మరొక సభ్యుడిని కూడా పట్టుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది.

--xx--

**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది......09.2018.**

## ఆటోలో మర్చిపోయిన బ్యాగ్‌ను ఉద్దేశ్యపూర్వకంగా దొంగిలించిన ఆటోడ్రైవర్ అరెస్ట్

***నిందితుడి వద్ద నుండి 48 గ్రాముల బంగారం, రూ.1500/-ల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు వివిధ నేరాలపై, పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులపై దృష్టి సారించి నగరంలో పలు ప్రదేశాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం ద్వారా నిందితులను గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో ది......09.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు ప్రజాశక్తి నగర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ది.20.12.2017న పటమట పోలీస్‌స్టేషన్ పరిధి ఎన్.టి.ఆర్. సర్కిల్ వద్ద తన ఆటో ఎక్కిన ఒక ప్రయాణీకుడు మర్చి పోయిన సొత్తు కలిగిన బ్యాగ్‌ను ఉద్దేశ్యపూర్వకంగా దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 48 గ్రాముల బంగారు అభరణాలు, రూ.1500/-ల నగదు మరియు ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ నగరంలో ఈ మధ్య కాలంలో జరుగుతున్న దొంగతనాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.....09.2018న అందిన సమాచారం మేరకు ఆటో డ్రైవర్‌ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--